కొండగట్టులో భక్తులకు ఇబ్బంది కలుగద్దు

- ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్
- భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు పరిశీలన

అంజన్న ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

మల్యాల, మే 28 : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో జూన్ 1న జరిగే హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ స్పష్టం చేశారు. కొండగట్టులోని పోలీస్ ఔట్‌పోస్ట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటూ సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాల నేపథ్యంలో క్యూల ఏర్పాటు, మాల విరమణ మండపం, స్వామి వారి దర్శనమార్గం, వీఐపీలు, వీవీఐపీలకు స్వామివారి దర్శన ఏర్పాటుకు సంబంధించి పలు వివరాలను ఆలయ ఈవో చంద్రశేఖర్, ఏఈఈ లక్ష్మణ్‌రావులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐలు అబ్దుల్ రహీం, కుమారస్వామి, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ఏఈవో వైరాగ్యం అంజయ్య, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

కొండగట్టు ఆలయం ఎదుట భక్తులు

మల్యాల, మే 28 : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వేకువజామున నుంచే భక్తులు నూతన పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలో స్వామివారి దర్శించుకున్నారు. ఆలయ ఈవో చంద్రశేఖర్, ఏఈవో వైరాగ్యం పర్యవేక్షించారు. ఇక్కడ పర్యవేక్షకులు సునీల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు జెమిని శ్రీనివాస్, సంపత్, లక్ష్మారెడ్డి తదితరులున్నారు. కాగా, ఈ నెల 30 నుంచి జూన్ 1 వరకు హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాల నిర్వహణ నేపథ్యంలో ఆలయంలో పలు ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రాయికల్: రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ

రాయికల్, మే 28 : రైతులకు నకిలీ, కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ రఘు చందర్ హెచ్చరించారు. రాయికల్ పట్టణంలోని విత్తన దుకాణాలను జగిత్యాల డీఎస్పీ, వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువుల రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్, వ్యవసాయాధికారి ముక్తేశ్వర్, ఎస్ఐ అజయ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఉన్నారు

మేడిపల్లి, మే 28 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసుతోపాటు పీడీ యాక్టు అమలు చేస్తామని ఎంఏవో చంద్రదీపక్ అన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలోని విత్తన అమ్మకాల దుకాణాలపై మంగళవారం ఎంఏవో చంద్రదీపక్ ఆకస్మిక తనిఖీలు చేశారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ ఎస్ఐ శ్యామ్‌రాజ్, ఏఈవో వంశీ తదితరులున్నారు.

ఈసీ నిబంధనల మేరకు ఓట్లు లెక్కించాలి

- కలెక్టర్ యాస్మిన్ బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మే 28 : లోకసభ ఎన్నికల లెక్కింపు సజావుగా, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జరగాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కౌంటింగ్ సిబ్బంది సమయానికి హాజరుకావాలన్నారు. ఎలాంటి తప్పులకు తావివ్వకుండా సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని సూచించారు. లెక్కింపు కార్యక్రమాన్ని మాస్టర్ శిక్షకులు పడాల తిరుపతి వివరించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పీ రాంబాబు, జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీవోలు పీ మధుసూదన్, శ్రీనివాస్‌లున్నారు.

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. మంగళవారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 4న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్నవారినే అనుమతించాలన్నారు. ఇక్కడ కలెక్టర్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, పర్యవేక్షకులు షాదాబ్ హకీమ్ ఉన్నారు.

సమయపాలన పాటించని అధికారులు

- మల్లాపూర్ సర్వసభ్య సమావేశంలో ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పీటీసీ

మల్లాపూర్, మే 28: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంబంధిత మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించలేదు. సమావేశం ప్రారంభంలో ఎంపీడీవో, ఐసీడీఎస్, వ్యవసాయశాఖ, ఆర్టీసీ, ఉపాధిహామీ, పశుసంవర్ధక శాఖాధికారులు మాత్రమే హాజరయ్యారు. ఎంపీపీ, జడ్పీటీసీతోపాటు, ఐదుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు. సభ ప్రారంభమయ్యాక నెమ్మదిగా కొంత మంది అధికారులు హాజరయ్యారు. మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి సంబంధిత అధికారులు సమయపాలన పాటించకపోవడంపై జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సమస్యలు ఎవరికి చెప్పాలంటూ ఎంపీడీవో రాజేందర్‌రెడ్డిని ప్రశ్నించారు. కొంత మంది అధికారులు ఎన్నికల కౌటింగ్‌కు సంబంధించిన శిక్షణకు వెళ్లారని ఎంపీడీవో సమాధానమిచ్చారు. ఇక్కడ ఎంపీపీ కాటిపల్లి సరోజన, ఎంపీటీసీలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో సైతం సంబంధిత అధికారులు మండల సర్వసభ్య సమావేశంపై నిర్లక్ష్యం వహించడం సరికాదని ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు.

అధికారులు హాజరు కాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

- అ'పూర్వ' సమ్మేళనం


కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో 2006-07 విద్యా సంవత్సర పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగింది. పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుని సంబురాలు చేసుకున్నారు. పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు. అనంతరం సామూహిక భోజనాలు చేసి ఉత్సాహంగా గడిపారు. -కథలాపూర్, మే 28

కొడుకులు, కోడళ్లకు కౌన్సెలింగ్

జగిత్యాల టౌన్, మే 28 : కన్న తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్లకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సెలింగ్ చేశారు. అలాగే తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రానికి ఆ తల్లిదండ్రుల అభ్యర్థనపై కొడుకులు, కోడళ్లను పిలిపించి వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. ఇక్కడ సీనియర్ సిటిజన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బొల్లం విజయ్, ఎండీ యాకూబ్, ఎండీ ఇక్బాల్, పట్టణాధ్యక్షుడు సతీశ్, రాజ్, సింగం గంగాధర్, విజయలక్ష్మి, బాధితుల కొడుకులు, కోడళ్లు పాల్గొన్నారు.

పదోన్నతులు చేపట్టాలి

జగిత్యాల, మే 28 : రాష్ట్రంలో గతంలో కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పాఠశాలల పునఃప్రారంభం కంటే ముందుగానే చేపట్టాలని, అది కూడా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయిని విజయానందరావు, రాష్ట్ర కన్వీనర్ పవన్, కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

రాయికల్, మే 28 : రాయికల్, రామాజీపేట గ్రామాల్లో మంగళవారం జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ అట్రాసిటీ కేసులపై విచారణ చేపట్టారు. రాయికల్ పట్టణానికి చెందిన కాయితి గంగాధర్ ఈనెల 20న రాయికల్ శివారులోని భూమిని కౌలుకి తీసుకొని దారిలో మట్టి పోస్తుండగా, వసంత్‌రెడ్డి, అతని కుటుంబ సభ్యులు కులం పేరుతో తిట్టారని కేసు నమోదైంది. దీనిపై మంగళవారం జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ విచారణ చేపట్టారు. మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన పాలెపు బాలరాజు 2023 సంవత్సరంలో రామాజీపేట ఊరి సమస్యల మీద మాట్లాడుతుండగా మోహన్, మల్లారెడ్డి, రాము, విజయ్ కులం పేరుతో దూషించి బెదిరించారని కోర్టు ద్వారా దరఖాస్తు పంపగా కేసు నమోదైంది. కాగా మంగళవారం డీఎస్పీ గ్రామంలో విచారణ చేశారు.

ఏకరూప దుస్తులతో ప్రయోజనం

పెగడపల్లి , మే 28 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టడం వల్ల మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని పెగడపల్లి మండల సెర్ప్ ఏపీఎం డీ సమత పేర్కొన్నారు. మండలంలోని బతికపల్లిలో ఆరుణోదయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో సోనియా మహిళా సంఘ సభ్యులు కుడుతున్న దుస్తులను మంగళవారం ఏపీఎం పరిశీలించారు. ఇక్కడ సెర్ప్ సీసీ పిట్టల స్వామి, మహిళా సంఘ సభ్యులున్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, మే 28 ః కొండగట్టు సబ్‌స్టేషన్ పరిధిలో 33/11 కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతు పనుల కారణంగా బుధవారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొండగట్టు, సర్వాపూర్, బల్వంతాపూర్ గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాల నేపథ్యంలో విద్యుత్‌లైన్ల మరమ్మతులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుల బడిబాట

కథలాపూర్, మే 28 : మండలంలోని భూషణరావుపేట గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ మంగళవారం నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత భోజనం, పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు ఉచితంగా అందిస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పలువురి విద్యార్థుల కొత్త అడ్మిషన్లు తీసుకున్నారు. ఇక్కడ ఎంఈవో ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు అర్జున్, రాజయ్య, విష్ణు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లున్నారు.

రైతు సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్

- సింగిల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్‌విండో చైర్మన్లు

మల్లాపూర్, మే 28: రైతుల సమస్యలను కాంగ్రెస్ సర్కార్ గాలికి వదిలేసిందని సింగిల్‌విండో చైర్మన్లు నేరెళ్ల మోహన్‌రెడ్డి, బద్దం అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిట్టాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న వానకాలం దృష్ట్యా ఇప్పటికీ రైతులకు జీలుగ, జనుము విత్తనాలు అందలేదని, ఇప్పటికే పలుచోట్ల రైతులు ధర్నాలు, ఆందోళన చేస్తే పోలీసులు లాఠీచార్జి చేస్తున్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు విత్తనాల కొరత లేకుండా అందించాలని కోరారు. ఇక్కడ మాజీ రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, నాయకులు క్యాతం జీవన్‌రెడ్డి, బొక్కల నాగరాజ్, డబ్బ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 'చల్మెడ' పరామర్శ

సిరికొండలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

కథలాపూర్, మే 28 : మండలంలోని సిరికొండలో బీఆర్ఎస్ నేత రామాంజనేయులు బంధువులు సంజన, గడ్డం గంగాధర్ తల్లి గంగు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబసభ్యులను బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ దొప్పల హైమావతి, జలేందర్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ బత్తుల నరేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడిపెల్లి, కేసరి సాయన్న, ఆకుల నర్సయ్య, మైస శ్రీధర్, ముంజ దశాగౌడ్, వంగ రవి, ముస్కురి కిరణ్, ముజీబ్, కిశోర్, లింబాద్రి ఉన్నారు.

బీమా చెక్కు అందజేత

బీమా చెక్కును అందజేస్తున్న అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, మే 28 : గుండె పోటుతో మృతి చెందిన ఏఎస్ఐ లోకిని రాజేందర్ కుటుంబానికి పోలీసు భద్రతా పథకం ద్వారా మంజూరైన రూ.8 లక్షలను అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్ తన చాంబర్‌లో మంగళవారం అందజేశారు. కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న లోకిని రాజేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా పోలీసు భద్రతా పథకం ద్వారా రూ.8లక్షల ప్రమాద బీమా మొత్తం మంజూరుకాగా, సదరు చెక్కును అడిషనల్ ఎస్పీ ఏఎస్ఐ కుటుంబీకులకు చెక్కును అందజేశారు. ఇక్కడ డీపీవో బీ సెక్షన్ సూపరింటెండెంట్ నయీం, జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతకు పరామర్శ

బీఆర్ఎస్ నేత రామాంజనేయులును పరామర్శిస్తున్న లోక బాపురెడ్డి, జడ్పీటీసీ

కథలాపూర్, మే 28 : మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత మ్యాదరవేని రామాంజనేయులు వదిన సంజన ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట నాయకులు గుండారపు గంగాధర్, నాంపెల్లి లింబాద్రి, కల్లెడ శంకర్, చెక్కపెల్లి రాజ్‌కుమార్ తదితరులున్నారు.

రాళ్లవాగు కాలువ ఆధునీకరణకు సర్వే

కాలువలో కొలతలు తీస్తున్న డీఈ ప్రశాంత్, ఏఈలు

కథలాపూర్, మే 28 : మండలంలోని భూషణరావుపేట శివారులోని రాళ్లవాగు ప్రాజెక్టు కుడికాలువ ఆధునీకరణకు నీటిపారుదలశాఖ డీఈ ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే చేశారు. కథలాపూర్ మండల పరిధి నుంచి కాలువకు ఆధునీకరిస్తే భూషణరావుపేట, కథలాపూర్, ఊట్‌పల్లి గ్రామాల భూములకు నీరందుతుందని అధికారులు పేర్కొన్నారు. ఎత్తు ప్రాంతం నుంచి దిగువకు నీరు వచ్చేలా కాలువను మరమ్మతులు చేస్తే చివరి ఆయకట్టు వరకు నీరందించవచ్చన్నారు. రెండు మూడు రోజుల్లో సర్వే పూర్తవుతుందన్నారు. ఈ సర్వేలో ఏఈ శ్రీనివాస్, రైతులు, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే సంజయ్‌ని కలిసిన నూతన సభ్యులు


ఎమ్మెల్యే సంజయ్‌తో మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు

జగిత్యాల, మే 28 : జిల్లా కేంద్రంలో జగిత్యాల మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వొడ్నాల రాజశేఖర్, చిట్ల రమణలు ఎమ్మెలే డాక్టర్ సంజయ్ కుమార్‌ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే సంజయ్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మున్నూరు సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి

- రైతులకు అవగాహన సమావేశాలు

జగిత్యాల టౌన్ : శిక్షణలో ఇన్‌చార్జి డీన్ ఝాన్సీరాణి, రైతులు

కోరుట్ల రూరల్, మే 28 : రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి నాగమణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మాదాపూర్, కల్లూరు, చిన్నమెట్‌పల్లి గ్రామాలతోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద కొనుగోలు చేసి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఈవోలు నరేశ్, మమత, సంధ్య, రాఘవేంద్ర, ప్రజాప్రతినిధులున్నారు.

కొడిమ్యాల, మే 28 : రైతులు నమ్మకమైన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి బీ వాణి అన్నారు. మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. నమ్మకమైన డీలర్ల వద్ద కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి, రైతులున్నారు. మండలంలోని తిప్పాయిపల్లి, డబ్బుతిమ్మాయిపల్లి, రామ్‌సాగర్ గ్రామాల్లో ఏఈవోలు శ్రీనివాస్ మంజుల, గ్రీష్మ రైతులతో సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించారు.

జగిత్యాల టౌన్, మే 28 : రైతులు పంట పొలాల్లో అవసరానికి మించి రసాయన ఎరువులు వాడవద్దని కళాశాల ఇన్‌చార్జి డీన్ ఝాన్సీరాణి సూచించారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస వ్యవసాయ కళాశాలలో షెడ్యూల్డ్ కులాల రైతులకు పంటల్లో జీవన,సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ సుష్మాదేవి షెడ్యూల్డ్ కులాల సెల్ అధికారి వేణుగోపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సాయికుమార్, ఎల్లాగౌడ్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, రైతులున్నారు.

సారంగాపూర్, మే 28 : రైతులకు పంటల సాగుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మంగళవారం రైతునేస్తంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటలకు సంబంధించి వివిధ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఏవో తిరుపతినాయక్, ఏఈవో వెంకటేశ్, ఆదర్శ రైతులు ఉన్నారు.

రాయికల్, మే 28 : మూటపల్లి, జగన్నాథపూర్, రామాజీపేట్, వీరాపూర్, రాయికల్, ఉప్పుమడుగు గ్రామాల్లో విత్తనాల కొనుగోళ్లలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్, ఏఈవోలు పద్మావతి, రాజేశ్, మత్తయి, సృజన, రైతులున్నారు.

ఈతకు వెళ్లి చెరువులో విద్యార్థి గల్లంతు

అభిషేక్ (ఫైల్)

జగిత్యాల కలెక్టరేట్, మే 28 : ఈతకు వెళ్లిన ఓ విద్యార్థి చెరువులో గల్లంతయ్యాడు. జగిత్యాల టౌన్ ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం, జగిత్యాల పట్టణానికి చెందిన పల్లె శ్రీనివాస్-లావణ్య కొడుకు పల్లె అభిషేక్ (19) డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. వేసవి సెలవులు కావడంతో సమీప బంధువులైన ఇద్దరు యువకులతో కలిసి జగిత్యాల మున్సిపల్ పరిధిలోని లింగంపేట చెరువుకు ఈతకు వెళ్లాడు. ముగ్గురు చెరువులో దిగి మునిగిపోతుండగా, అందులోనే ఈత కొడుతున్న పట్టణానికి చెందిన అరుణ్ ఇద్దరిని రక్షించాడు. అభిషేక్ ఆచూకీ మాత్రం లభించలేదు. జగిత్యాల టౌన్ పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. చెరువులో గల్లంతైన అభిషేక్ కోసం ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లు గాలించారు. చీకటిపడడంతో గాలింపు చర్యలకు ఆటంకం కలిగింది.

పూర్వ విద్యార్థుల చేయూత

ఇబ్రహీంపట్నం, మే 28 : మండల కేంద్రానికి చెందిన కళాల ప్రవీణ్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి 2002-2003 పదో తరగతి తోటి విద్యార్థులు మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రవీణ్ కుటుంబం ఆర్థికంగా లేకపోవడంతో విద్యార్థులు రూ.43, 500 సేకరించి అందించారు.

'ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యూయేషన్ తప్పులపై విచారణ జరిపించాలి'

జగిత్యాల, మే 28 : ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల నిర్లక్ష్యంతో ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యూయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడంతో వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని, దీనిపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల కార్యాలయంలో అక్రమ్ విలేకరులతో మాట్లాడుతూ, మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే విచిత్రంగా ఉందన్నారు. ప్రశ్నపత్రాల వాల్యూయేషన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలున్నారు.

అరకొర విత్తనాలతో రైతుల అవస్థలు

ఇబ్రహీంపట్నం : పచ్చిరొట్ట విత్తనాల కోసం వేచి ఉన్న రైతులు

ఇబ్రహీంపట్నం, మే 28 : అరకొర పచ్చిరొట్ట విత్తనాల కోసం మంగళవారం రైతులు గంటల కొద్దీ ఎండలో క్యూలో నిలబడి అవస్థలు పడ్డారు. మండలానికి జీలుగ, జనుము 570 క్వింటాళ్లు అవసరముండగా కేవలం 90 క్వింటాళ్ల జీలుగ, 30 క్వింటాళ్ల జనుము మాత్రమే వచ్చిందని మండల వ్యవసాయాధికారి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సహకార సంఘంలో 100 బ్యాగులు, అగ్రోస్‌లో 100 బ్యాగులు జీలుగ, యామాపూర్ సహకార సంఘంలో 100 బ్యాగుల జీలుగ, 75 సంచుల జనుము వచ్చింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సరిపడా జీలుగ, జనుము విత్తనాలను తెప్పించాలని రైతులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాయికల్, మే 28 : రాయికల్ మండలం కిష్టంపేట కచ్చకాయల జనార్దన్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ అజయ్ తెలిపాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, జనార్దన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు